www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 14 ఏప్రిల్ 2024 8 పేజీలు



వైఎస్ఆర్



అన్నమయ్య

జిల్లాలో అభివృద్ధి శూన్యం

- ప్రభుత్వ విధానాలతో మూతపడుతున్న పరిశ్రమలు
- హత్యా రాజకీయాలకు స్వస్తి పలకండి
- పాడా అంతా అవినీతి మయం
- రాజోలిని గాలికొదిలేశారు
- ఆరో రోజు బస్సుయాత్రలో వైఎస్.షర్మిల



ముద్దనూరులో అభివాదం చేస్తున్న షర్మిల

ప్రజాశక్తి-ముద్దనూరు/జమ్మలమడుగు రూరల్/పులివెందుల రూరల్/ప్రొద్దుటూరు

ఉక్కు పరిశ్రమ పేరుతో ఒక్క జమ్మలమడుగు ప్రజలనే మోసం చేయటం కాకుండా, కడప జిల్లాలో ఏ ఒక్క ప్రాంతం కూడా అభివృద్ధి చేసిన పాపాన పోలేదని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. శనివారం జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజవకర్గాల్లో ఆరో రోజు ఆమె బస్సుయాత్ర నిర్వహించారు. ఇండియా వేదిక నాయకులతో కలిసి జమ్మలమడుగు సమీపంలోని కన్యతీర్థం వద్ద ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన చేసిన స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పాడా సంస్థ అవినీతికి నిలయంగా మారి పోయిందని తెలిపారు. కడప ఇండస్ట్రియల్ ఏరియా చిన్న, మధ్యతరహా పరిశ్రమలన్నీ ప్రభుత్వ విధానాల వల్ల మూతపడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. రాజోలి శంకుస్థాపనకే పరిమితమైందని నిధుల కేటాయింపు చేయకుండా దాటవేస్తూ వస్తున్నారన్నారు. సర్వరాయ సాగర్ కింది చెరువులకు, పంట పొలాలకు, ప్రధాన కాలవలు, పంట కాలవలు, పిల్ల కాలువలు నిర్మాణం పట్టించుకోలేదన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం, ప్రత్యేక ప్యాకేజీ కోసం, పోలవరం, రాజధాని కోసం పట్టు పట్టి ప్రశ్నించిన వ్యక్తి నేడు అధికారం వచ్చాక ఆ పట్టుదల ఎక్కడ పోయిందని నిలదీశారు. బిజెపితో స్నేహం కోసం పోలవరం ప్రాజెక్టును, స్పెషల్ స్టేటస్‌ను, రాజధానిని తాకట్టు పెట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని భావించి నాడు రైతుల కోసం ధరల స్థిరీకరణ ఏర్పాటు చేస్తానని చెప్పి అమలు చేయలేకపోయారన్నారు. రైతుకు మద్దతు ధర ఎక్కడ అని ప్రశ్నించారు. రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించి, ఎన్నికల ముందు మద్యపానాన్ని పూర్తిగా నిషేదిస్తామని చెప్పి నేడు మద్యపానం పేరుతో ఒక మాఫియా నడుపుతున్నారని, జగనన్న వాగ్దానాలన్ని లిక్కర్ షాప్‌లోనే ఉన్నాయని విమర్శించారు. హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలని పేర్కొన్నారు. వివేకానందరెడ్డిని క్రూరంగా హత్య చేసింది ఎంపీ అవినాష్‌రెడ్డి అని సిబిఐ ఆధారాలు చూపుతున్నా జగన్ నిందితున్ని కాపాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి హత్యా రాజకీయాలను ప్రోత్సాహిస్తూ అధికారాన్ని అడుపెట్టుకుని హంతకులను కాపాడుతున్నారని ఆరోపించారు. నాలుగైదు రోజులుగా చేస్తున్న ప్రచారానికి ప్రజల ఆదరణ చూసి జగన్ భయపడి ఎంపీని మార్చేందుకు అడుగులు వేస్తున్నాడన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఇసుక, గ్రావెల్ దోపిడీ చేసిరూ.వేల కోట్లు సంపాదించాడన్నారు. అన్యాయాన్ని సహించేది లేదని ఎవరికి భయపడనన్నారు. విమలమ్మ మాకు మేనత్తన్నారు. మేము ఆధారాలు లేకుండా మాట్లాడటం లేదని తెలిపారు. వివేకా హత్య విషయంలో మేము ఆరోపణలు చేయడం కాదు, సిబిఐ చూపించిన ఆధారాలు మాత్రమే మేము ఎత్తి చూపిస్తున్నామని పేర్కొన్నారు. ఆధారాలు ఉండబట్టే మాకు తెలిసిందన్నారు. విమలమ్మ కొడుకుకి జగన్ పనులు ఇచ్చారని చెప్పారు. ఆర్థికంగా బల పడ్డారని, అందుకే జగన్ వైపు ఆమె మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ చనిపోయింది 2లో



వివేకా ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న షర్మిల, సునీత, కుటుంబ సభ్యులు

పెద్దదర్గాలో సప్తగిరి ప్రార్థనలు



నగరంలోని అమీన్‌పీర్ పెద్దదర్గాను ప్రముఖ కమెడియన్ సప్తగిరి, యువ హీరో అసిఫ్ శనివారం సందర్శించారు. చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దర్గా సంప్రదాయం ప్రకారం దర్గా నిర్వాహకులు స్వాగతం పలికారు. దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.

- ప్రజాశక్తి - కడప అర్బన్



శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

పోలింగ్ ఘట్టం కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి-కడప

ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ ఘట్టం అత్యంత కీలకమైందని, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు ప్రతి అంశాన్నీ సూక్ష్మ పరిశీలన, అవగాహనతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి వి. విజయ్‌రామరాజు పేర్కొన్నారు. శనివారం నగరంలోని గాంధీనగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కడప రిటర్నింగ్ అధికారి అయిన ఆర్‌డిఒ మధుసూదన్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎన్నికల అధికారి హాజరై పిఒలు, ఎపిఒలకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో జిల్లాలోని అన్ని 2లో...

తాగునీటికి తిప్పలు

- కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ బోర్లే ఆధారం

6లో

రాజంపేట టిడిపిలో ఆరని నిరసన సెగలు

- 'బత్యాల' బాట ఎటువైపో

8లో

జిల్లాలో అభివృద్ధి శూన్యం..

(మొదటిపేజీ తరువాయి) సొంత అన్న అని విమలమ్మ తెలుసుకోవాలన్నారు. విమలమ్మకి వయసు మీద పడిందని, అందులో ఎండా కాలం కావడంతో ఇలాంటి మాటలు మాట్లాడుతోందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కడప జిల్లా ప్రజలను ఉక్కు పరిశ్రమ పేరుతో మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ఎందుకు ఓటేయాలన్నారు. బిజెపి భారత లౌకిక రాజ్యాంగాన్ని మతతత్వ రాజ్యాంగంగా మార్చే ప్రమాదం ఉందన్నారు. 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని, వామపక్ష పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.ఎస్.షర్మిలను గెలిపించాలని జిల్లా ప్రజలను కోరారు. కార్యక్రమంలో వివేకా కుమార్తె సునీత, పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్, సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి ఏసుదాసు, నాయకులు దాసరి విజయ్, వినయ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, నజీర్, ఇర్ఫాన్‌బాషా, మునిరెడ్డి, సుబ్బరాయుడు, రామయ్య పాల్గొన్నారు.

వివేకాకు సునీత, షర్మిల నివాళులు

పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్ ఘాట్‌లో ఉన్న వై.ఎస్.వివేకానందరెడ్డి సమాధి వద్ద శనివారం సునీత, షర్మిల, రాజశేఖర్‌రెడ్డి, శివప్రకాష్‌రెడ్డితో పాటు పలువురు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ ఘట్టం కీలకం..

(మొదటిపేజీ తరువాయి) పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు డెమో బ్యాలెట్ బాక్సులు, ఇవిఎం, వివిప్యాడ్ చూపిసూ వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు. పోలింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తించే వారికి ఎంతో ఉపయుక్తం అన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణాధికారి కడప నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్,. శిక్షణకు హాజరైన పిఒలు, ఎపిఒలు అటెండెన్స్ షీట్లను పరిశీలించారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

అంబేద్కర్ సేవలు మరువలేనివి

- ప్రధానోపాధ్యాయురాలు విశ్వభారతి

ప్రజాశక్తి - కడప అర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు మరువలేనివని పాత కడప జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి.విశ్వ భారతి పేర్కొన్నారు. శనివారం పాఠశాల క్రీడా మైదానంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వ్యాసరచన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందించడంలో అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ వంటి మేధావి ప్రపంచంలోనే చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి


మాట్లాడుతున్న ఎంఇఒ నిర్మల

ప్రజాశక్తి-కాశినాయన

మారుమూల ప్రాంతాలలో ఉండే పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే పిల్లల తల్లిదండ్రుల సహకారం కూడా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నిర్మల తెలిపారు. శనివారం మండల కేంద్రమైన నరసాపురం ఎంపిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు గంగాభవాని, రాధిక ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి, పిల్లల క్రమశిక్షణ ఇక్కడ చాలా చక్కగా ఉందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో పాటు చిన్న పిల్లలకు మంచి విద్యను కూడా నేర్పిస్తున్నారని తెలిపారు. ఇక్కడ వచ్చిన తల్లిదండ్రులందరూ మీ వీధుల్లో ఉన్న పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆమె కోరారు. ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత గల ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని గ్రామంలోని ప్రతి ఒక్కరికీ తెలియజేసి పిల్లల్ని చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో నర్సాపురం జడ్‌పి హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కొండిశెట్టి, నర్సాపురం స్కూల్ చైర్మన్ సుబ్బారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోకాళ్ల ఆపరేషన్ సులభతరం

- రోబోటిక్‌తో కచ్చితత్వం

- ప్రముఖ మోకాళ్ల శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ జహంగీర్‌బాషా


ఆపరేషన్ చేయించుకున్న వారితో డాక్టర్ జహంగీర్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

మోకాళ్ల శస్త్రచికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ వాడడం ద్వారా కచ్చితత్వం వందశాతం ఉంటుందని ప్రముఖ మోకాళ్ల శస్త్రిచికిత్స నిపుణులు డాక్టర్ జహంగీర్‌బాషా అన్నారు. శనివారం ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న జెబి ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోటిక్ నీ రీప్లేస్ మెంట్‌లో ఎక్కువ కచ్చితత్వం ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సమయంలో రక్తం తక్కువ నష్టం, రోగి త్వరంగా కోలుకోవడం, ఇన్‌ఫెక్షన్ తక్కువగా ఉంటుందని చెప్పారు. ఎముక తక్కువ కట్ చేస్తామన్నారు. రాయల సీమలో మొట్టమొదటి సారిగా జాన్‌సన్ అండ్ జన్‌సన్ వారి వెలిస్ రోబోతో ఆపరేషన్లు చేస్తున్నామని తెలి పారు. కీళ్లమార్పిడికి వయసుతో సంబంధం లేదని చెప్పారు. ఇటీవల 26 సంవత్సరాల వయసున్న అమ్మాయికి చేశామన్నారు. మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు 94శాతం విజయవంతమైంతే, రోబోటిక్ ద్వారా 98, 100శాతం విజయవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిలో లేదని తెలిపారు. ఇహెచ్‌ఎస్, డబ్ల్యూహెచ్‌ఎస్ వర్తిసుందని, సిఎం రిలీఫ్‌ఫండ్ వస్తుందని చెప్పారు. చంద్రాయుడు, సుజాతమ్మ, రాజేశ్వరమ్మకు రోబోటిక్ టెక్నాలజీ ద్వారా మోకాళ్ల శస్త్రచికిత్సలు విజయవంతం చేశామన్నారు. త్వరగా కోలుకోవడం, నడవడం చేస్తున్నారని పేర్కొన్నారు. శస్త్రచికిత్స చేయించుకున్న వారు మాట్లాడుతూ ఆపరేషన్ చేసి ఒక్కరోజులోనే నడవడం సంతోషంగా ఉందన్నారు.

నేటి నుంచి శ్రీరామనవమి 40వ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి-చెన్నూరు

మండల కేంద్రమైన చెన్నూరు శ్రీ సీతారామ నామ సంకీర్తన క్షేత్రంలో ఈనెల 14 నుంచి 17వరకు 40వ శ్రీరామనవమి వార్షిక ఉత్సవాలు నిర్వహించేందుకు కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. 14 వార్షిక కల్యాణోత్సవ పూజ కార్యక్రమాలు వేద పండితుల చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి గణపతి పూజ, పుణ్య వాచనం, అఖండ దీప స్థాపనం, అంకురారోహ ణం, మంగళ హారతి, తదుపరి తీర్థ ప్రసాదాలు వినియోగం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15న ఉదయం ఎనిమిది గంటలకు సర్వత్ భద్ర మండల పూజా. కలశపూజ. రుద్రాభిషేకం. అగ్ని ప్రతిష్ట. శ్రీరామ హోమం, మంగళ హారతి వేద పండితుల చేతులమీదుగా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు విష్ణు సహస్రనామ సామూహిక పారాయణం, సంకీర్తన గోపూజ నిర్వహించనున్నారు. సాయంత్రం నాలు గున్నర గంటలకు ప్రదోషకాల పూజ. అష్టోత్తర అర్చన. హారతి తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి ఏడున్నర గంటల నుంచి కమిటీ నిర్వాహకులచే భోజన ప్రసాద వితరణ భక్తులకు అందించనున్నారు. రాత్రి 8 గంటలకు సాంప్రదాయ నృత్య ప్రదర్శన, చెన్నూరుకు చెందిన నట మయూరి అవార్డు గ్రహీత నున్న వీరలక్ష్మి బృందంచే నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 16న ఉదయం 6 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం ఉదయం ఎనిమిది గంటలకు గణపతి పూజ నవగ్రహ పూజ శ్రీ రామ రోమములు ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటల నుంచి 12:30 గంటల వరకు హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భక్తులకు భోజన ప్రసాద వితరణ, సాయంత్రం పూజ శ్రీ వీర జానంద స్వామి చే హనుమంతు వైభవం ఆధ్యాత్మిక ఉపన్యాసం నిర్వహించనున్నారు. 17న శ్రీరామనవమి పర్వదినాన ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు శ్రీరాములవారిచే పంచామృత అభిషేకం, ఉదయం 9:30 గంటల నుంచి శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వివిధ కార్యక్రమాలను శ్రీ కోడూరు రాజస్వామి మరియు వారి శిష్య బృందంచే నిర్వహించనున్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి చెన్నూరు పురవీధుల గుండా శ్రీ సీతారాముల గ్రామోత్సవం ఉంటుంది.

టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

కొండాపురం : మండలంలోని తాళ్ళప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మిట్టా రామాంజలురెడ్డి (రాష్ట్ర నెడ్ క్యాప్ మాజీ డైరెక్టర్), సీనియర్ నాయకుడు మిట్టా బాలభాస్కర్ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి. కడప ఎన్డీఏ కూటమి పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మిట్టా బ్రదర్స్ భూపేష్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. నేదపేట గ్రామంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, గోరుశెట్టి బాబు, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సోషల్ మీడియా కథనాలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

సార్వత్రిక, లోక్ సభ ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో భాగంగా సోషల్ మీడియాలో ప్రసారమయ్యే కథనాలపై ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఇవిఎం లా అండ్ ఆర్డర్, ఎన్నికల సమగ్రత, ఎన్నికల ప్రణాళిక/నిర్వహణ తదితర అంశాలపై నకిలీ కథనాల ప్రచురణ, ప్రసారాన్ని ఉల్లంఘించారని పరిగణించ ˇబడుతుందని కలెక్టర్ తెలిపారు.. ద్వేషపూరి సందేశాలు, తప్పుడు సమాచారం, నకిలీ వార్తలు మొదలైన సందేశాలు సోషల్ మీడియాలో ప్రసారమైతే అలాంటి వాటిని చట్టవ్యతిరేకమైన సందేశాలుగా గుర్తించి, పోస్టు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

16న నెలనెలా సీమ సాహిత్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 131వ సదస్సును ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామప్రసాద రెడ్డి ఒక పేర్కొన్నారు. సదస్సులో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా 'రాయలసీమ నాటకాలు, నటులు' అనే అంశంపై సాయంత్రం 5:30 గంటలకు ప్రముఖ రంగస్థల నటుడు యస్.నాగముని (మధుబాబు) ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం ఆయనచే శ్రీకృష్ణరాయబారం నుంచి సెంటర్ సీన్ శ్రీకృష్ణుడు ఏకపాత్రాభినయం ప్రదర్శన కూడా ఉంటుందని పేర్కొన్నారు.

టిడిపి నుంచి బహిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కడప నియోజకవర్గానికి చెందిన చిప్పగిరి మీనాక్షి, స్వర్ణలత, తాటగిరి నిర్మల, విజయలక్ష్మిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడిపి, పార్టీ నాయకుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వారిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ఇకపై వారు పార్టీ గురించి గానీ, పార్టీ నాయకుల గురించి గానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

టిడిపి డివిజన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 26వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి శంకర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ ఆధ్వర్యంలో టిడిపి 26వ డివిజన్ నూతన కార్యాలయం కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి ప్రారంభించారు. శనివారం ఆమెకు మహిళా నాయకులు స్వాగతం పలికారు. శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో చావాలముడి మౌనిక, మహిళలు పాల్గొన్నారు.



మాధవిని సత్కరిస్తున్న మౌనిక

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పీలేరు

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పీలేరులో చోటు చేసుకుంది. శనివారం ఉదయం స్థానిక కామాటంపల్లికి చెందిన జి.శ్రీరాములు (71) తన ఇంటి నుంచి పాత బస్టాండుకు నడుచుకు వెళుతుండగా పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న బోదేషావలి దర్గా వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొని తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని వారి బంధువులు ఆటోలో పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. బాధితుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని శవ పంచనామా కోసం శవపరీక్ష గదికి తరలించారు.

పది మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గాలివీడు

బస్టాండ్ ఆవరణంలో శనివారం ఉదయం సింపిరి శివ అనే వ్యక్తి నుంచి పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పందిళ్ళపల్లి చెందిన శివ అనే వ్యక్తి అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్నాడనే సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరిని సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి ములకల చెరువు ఎస్ఇబి సిఐ రామ్మోహన్ కథనం ప్రకారం. పిటిఎం మండలం, మారగానిపల్లి చెక్‌పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం వాహనాల తనిఖీచేస్తుండగా 8 కేసుల కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న ములకలచెరువు మండలం, కాల్వపల్లికి చెందిన మార్క్యాపురం రాజు, మేకల రెడ్డెప్ప పట్టుబడి నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 768 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో పాటు బజాజ్ డిస్కవర్ బైకును సీజ్ చేసి, కేసు నమోదు అనంతరం అరెస్టు చేసినట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలే వైసిపికి ప్రచారాలు

ప్రజాశక్తి-కలకడ

సంక్షేమ పథకాలే వైసిపికి ప్రచార అస్త్రాలని, అభివృద్ధి పథకాలతో ఆదరించి వైసిపికి అండగా నిలవాలని వైసిపి నాయకులు కోరారు. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రరెడ్డిని, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను గెలిపించాలని వాల్మీకిపురం మాజీ జడ్‌పిటిసి శివానందరెడ్డి కోరారు. మండలంలోని దేవలపల్లి పంచాయతీలోని వెంకన్న గారిపల్లి, గొబ్బిళ్ళ వారిపల్లి, దిగువ దళితవాడ, వడ్డిపల్లి, ఎగువ దళితవాడ, దేవలపల్లి గ్రామాల్లో గడపగడప ప్రచారంలో పాల్గొని వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, రవికుమార్, పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ హరినాథ్ రెడ్డి, మండల సచివాల కన్వీనర్ మోహన్ రాజా నాయుడు, వైసిపి నాయకులు అంజన్‌కుమార్, గోవర్ధన, మధురెడ్డి , నరసింహులు, సుబ్రమణ్యం, బాబురెడ్డి, వెంకటేశ్వర, రెడ్డప్ప ,శ్రీరాములు, శీన పాల్గొన్నారు.

తెట్టులో వైసిపి ప్రచారం

బి.కొత్తకోట : కురబలకోట మండలం,తెట్టు గ్రామంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి వైసిపిని ఆదరించాలన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పించాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కలకడ

ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో దస్త్రాలను పరిశీలించినట్లు తెలిపారు. ఫార్మసీ స్టోర్ లోని బిన్ కార్డ్స్ తనిఖీలు చేసినట్టు తెలిపారు. వడదెబ్బపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఆస్పత్రి అభివృద్ధి కమిటీ నిధులు ప్రోటోకాల్ ప్రకారం ప్రతీ నెలా సమావేశాలు నిర్వహించి నిధులు ఖర్చు చేయాలని అన్నారు. అదే సమయంలో ఎస్ఇఒలు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. కాన్పులు పిహెచ్‌సిలో జరిగినప్పుడు ఆరోగ్యశ్రీ పథకం కింద సీనియర్ అసిస్టెంట్‌లు ఆసరా పథకం ద్వారా ఐదు వేల రూపాయలు లబ్ధిదారులకు ఖాతాలో జమ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేసే సిహెచ్ఒలు ప్రతీ రోజూ ఒపి సేవలు డ్రగ్స్ స్టేటస్ యాప్‌లో అప్డేట్ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాలులు ఎక్కువగా ఉన్నందున సచివాలయంలో పనిచేసే ఎఎన్ఎంలు, ఆరోగ్య మందిర్‌లో పనిచేసే సిహెచ్ఒలో బృంద సమావేశాలు నిర్వహించి వడదెబ్బ కు గురికాకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లకు కేటాయించిన జన ఆరోగ్య సమితి నిధులు మార్గదర్శకాల ప్రకారం సిహెచ్ఒలు సమావేశాలు నిర్వహించి నిధులు ఖర్చు చేసుకోవాలని ఆదే శించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ జవహర్‌బాబు, స్టాఫ్‌నర్స్ జె.భాంతమ్మ, ఎంపిహెచ్ఇఒ జయ రామయ్య, సీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, ఫార్మసిస్ట్ షేక్. మహ్మ ద్‌షరీఫ్, బి.అలివేలు, మంగబాయ్ పాల్గొన్నారు.



ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిఎంహెచ్ఒ కొండయ్య



ఎన్నికల ప్రచారంలో గడికోట, ఆర్ఆర్

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం :'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

వైసిపి ప్రభుత్వ హయాంలో రాయచోటి నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలతోని విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అభివృద్ధి సంక్షేమం కోసం మరోమారు వైసిపిని గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధిస్తామని తెలిపారు. 25 ఏళ్లుగా వైరి వర్గాలు ఉన్న శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి ఒకే గూటికి ప్రచారం చేస్తుండటంతో ప్రజలు ఆసక్తిగా చూశారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్‌లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే 'ద్వారక'

ప్రజాశక్తి - బి.కొత్తకోట

వైసిపి చేస్తున్న అభివృద్ధి కోసం మరల వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎన్నికల ప్రచారానికి సమరశంఖం పూరించారు. పెద్దతిప్పసముద్రం మండలం, బూచుపల్లి గ్రామంలో శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఏపార్టీ నాయకుడైన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడానికి ఆనవాయితీగా బూచిపల్లి గ్రామం వస్తారని అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసిపి రెండవసారి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని వైసిపి జెండా ఎగరవేయాలని, మరోమారు ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేసుకునేందుకు గెలుపు లక్ష్యమంటూ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దతిప్పసముద్రం ఎంపిపి మహమ్మద్, జడ్‌పిటిసి ఉంగరాల శివన్న, మడుమూరు సర్పంచ్ నాగరత్న భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ రాపూర్ వారిపల్లి గౌతమ్‌రెడ్డి, మల్లెల మాజీ సర్పంచ్ వెంకట్, వైసిపి బి.కొత్తకోట టౌన్ కన్వీనర్ సిఆర్.చిన్నికృష్ణ, బి.కొత్తకోట మండలం జేసిఎస్ మండల కన్వీనర్ నేరెళ్ళ రెడ్డి హరి, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్‌రెడ్డి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్‌బాషా సచివాలయ కన్వీనర్ శెట్టిపల్లి రమేష్ రెడ్డి, ఎస్ఎస్ ఫయాజ్, నక్క సంతోష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి విజయం కోసం కృషి చేద్దాం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయం కోసం అందరూ కృషి చేయాలని మాజీ ఎంపిటిసి టిడిపి యువ నాయకుడు మదన్మోహన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక గంగమ్మ ఆలయ సమీపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన అంతమయ్యే సమయం ఆసన్నమైందని అన్నారు. అభివృద్ధి కోసం రాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి భారీగా చేరికలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

నియోజకవర్గంలోని చిట్వేలి మండలం సిద్ధారెడ్డిపల్లె, నేతివారిపల్లె ,పోశోపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 400 కుటుంబాలు శనివారం టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను భరించలేక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలనే ఉద్దేశంతో ప్రజలు ముందుకు వచ్చి పార్టీలో చేరారని రూపానంద రెడ్డి అన్నారు.

గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి-పుల్లంపేట

రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ రఘురాం హెచ్చరించారు. ఎస్పి, డిఎస్‌పిల ఆదేశాల మేరకు మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీ లోని జానకిపురంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరూ కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ పిచ్చయ్య, హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, అమర, మనోజ్, ఆర్‌కె, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-కలికిరి

కూటమి గెలిస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందిన చెందుతుందని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక హేమాచార్య కల్యాణ మండపంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో వారు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కూటమి అభ్యర్థుల గెలుపు పై నాయకులు కార్యకర్తలు తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను అంతమొందించడానికి ప్రజలందరూ సహకరించాలని, అన్ని నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన, కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని వారు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం కోసం ఆదరించండి

ప్రజాశక్తి-పుల్లంపేట

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి మండల పరిధిలోని గోవిందంపల్లి పంచాయతీలోని శంకరాపురం, శంకరాపురం బిసికాలనీ, దళితవాడ, గ్రామాల మీదుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో మరోసారి రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే కొరమట్ల శ్రీనివాసులును గెలిపించి జగన్మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి గడప గడప వైసిపి ప్రభుత్వం అందజేసిన పథకాల గురించి గడప గడపకు వెళ్లి అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పిల్లల చదు వుకు భరోసా కలిగిందని, సొంతింటి భాగ్యం దక్కిందని, చిరు వ్యాపారులకు ఆర్థిక ఆసరా కలిగిందంటూ లబ్ధి పొందిన ప్రజలు తెలిపారని అన్నారు. ప్రతి గడపకి సంక్షేమ పథకం అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి చీరల దుర్గా నాగేంద్ర, వైస్ ఎంపిపి గౌరీ శంకర్ రాజు, వైసిపి నాయకులు జగదాబి సురేంద్రరాజు, కొర్లకుంట ఉపసర్పంచ్ ముక్కా రూపేష్ రెడ్డి,ఎంపిటిసి జగదాబి రమేష్‌రాజు, సర్పంచ్ పోలి పాపిరెడ్డి, వైకోట సర్పంచ్ ఈశ్వరయ్య, నరేంద్రవర్మ, ఎంపిటిసిలు నాయుడు, గోగడ దుర్గాప్రసాద్, చలమాల గంగాధర్, మండల కో-ఆప్షన్ నెంబర్ మౌలానా, మండల జెసిఎస్ కన్వీనర్ అమరేశ్వర్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాక్షస పాలనను అంతమొందించండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలని, కూటమి అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం విజయ కన్వెన్షన్‌లో టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి అధ్యక్షతన ఎన్‌డిఎ కూటమి నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లారి మాట్లాడుతూ రైల్వే కోడూరు జనసేన అభ్యర్థి అరవశ్రీధర్ 27 సంవత్సరాల వయసులోనే ఎమ్మెల్యే కాబోతున్నారని, తాను కూడా అదే వయసులోనే ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 50 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి అయ్యాయని అన్నారు. ప్రజాసేవ కోసమే ఎమ్మెల్యేగా పోటీ చేయాలని, అక్రమ సంపాదన కోసం కాదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇసుక అక్రమ రవాణా,మైనింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా, భూ అక్రమణలు అధికంగా జరిగాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, వేమన సతీష్, విశ్వేశ్వర నాయుడు, మలిశెట్టి మురళీధర్‌గౌడ్, వెంకటేశ్వరరావు, అనిత దీప్తి, నీలకంఠయ్య, లారీ సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, సర్పంచ్ సంయుక్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-బి.కొత్తకోట


33/11కెవి సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేస్తున్న కారణంగా బి.కొత్తకోట టౌన్, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. మండలంలో రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. సబ్ స్టేషన్లలో మరమ్మతుల రీత్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని,11 గంటల తర్వాత యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

ప్రజాశక్తి-రామసముద్రం

మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని మదనపల్లి నియోజకవర్గ కిసాన్ రైతు సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్‌రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. ఆయన గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో మల్లెల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు మల్లెల అతి తక్కువ సమయంలో ప్రజల మన్నన పొందారని అన్నారు. నియోజకవర్గంలో ఆయన చేసిన సేవలే ఆయన్ని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో దాదాపు 20 ఏళ్లుగా కీలకంగా వ్యవహరించి నాడు పార్టీ గెలుపుకోసం మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని అన్నారు. నేడు అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి వైఎస్ షర్మిల సారథ్యంలో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. 2024 మ్యానిఫెస్టోలో తమ నాయకులు రాహుల్ గాంధీ ప్రకటించిన అన్ని పథకాలు తూచా తప్పకుండా అమలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో కృష్ణప్ప, రెడ్డెప్ప, వెంకటరమణ , శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు


పి.సాయిచరణ్(ఎంపిసి)985


కె.నిఖిత(ఎంపిసి)985


ఎస్.ఫరీదా(బైపిసి)970

ఎస్‌వి విద్యార్థుల విజయ పరంపర

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

2024 ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలలో ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ ఎస్.వసుంధర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసిలో పి.సాయిచరణ్ 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ నిలిచాడని, కె.నికిత 983, భూమన నిరంజన్ కుమార్‌రెడ్డి 970, ఎస్.జైబఫరీదా 970, బైపిసిలో ఎం.సుష్మ 944 కళాశాల ఫస్ట్ సాధించిందని, జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో ఎస్‌ఆఫ్ ఆఫ్రీన్ 470 మార్కులకు గాను 461, ఎస్ దిల్షా 459, బైపిసిలో ఎస్ అఫ్సాన 431, మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

'శ్రీనివాస' కళాశాల విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కలికిరి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీనివాస విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అత్యధిక మార్కులు కలికిరి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరము పరీక్ష ఫలితాలలో ఎంపిసి విభాగంలో సి.సాజిద్ 981 మార్కులతో ప్రథమ స్థానంలో, జి ఈశ్వర్ 978 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. తేజిప్ సుహానా 979 మార్కులతో ప్రథమ స్థానం, ఎస్ నీరజ 974 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. సిఇసిలో విభాగంలో శివకుమార్ 906 మార్కులతో ప్రథమ స్థానం వి.నిరంజన్ 903 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపిసి విభాగంలో 25 మంది విద్యార్థులకు 900కు పైగాను, ఎంపిసిలో 8మంది, సిఇసిలో ముగ్గురు విద్యార్థులకు కలిసి మొత్తం 36 మందికి ఉత్తమ మార్కులు సాధించడం విశేషం. ప్రథమ సంవత్సరపు పరీక్షా ఫలితాలలో ఎంపిసి విభాగంలో వి.ఎస్జీవన్ గణేష్ 456 మార్కులతో ప్రథమ స్థానం, వి.హాసిని 454మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. బైపిసిలో ఎస్.అసిఫా 427 మార్కులతో ప్రథమ స్థానం, పి.దివ్య 425మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. సిఇసి విభాగంలో కేడి హితేష్ 476మార్కులతో ప్రథమ స్థానం, పి.మౌనిక 466 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరపు ఫలితాలలో ఎంపిసి విభాగంలో 30మంది బైపిసి విభాగంలో ఐదు మంది సిఇసి విభాగంలో 8 మంది మొత్తం 43 మంది విద్యార్థులు 400 మార్కులు పైగా సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కరెస్పాండెంట్స్ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

'ఎస్‌బివిడి' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-పుల్లంపేట


ఎ.లికిత రెడ్డి(ఎంపిసి)954

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం సిఇసి విద్యను అభ్యసిస్తున్న పి.త్రివేణి 435 మార్కులతో, మొదటి సంవత్సరం ఎంపిసిలో కె. సుజిత 419 మార్కులతో మొదటి స్థానంలోనూ, మొదటి సంవత్సరం బైపిసి విద్యనభ్యసిస్తున్న టి.హిమబిందు 369 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. రెండవ సంవత్సరం ఎంపిసి కి చెందిన ఎ.లిఖి తారెడ్డి 954 మార్కులతో పుల్లంపేట, ఓబులవారిపల్లి మండల టాపర్ నిలవడం విశేషం. రెండో సంవత్సరం బైపిసిలో ఎ.శ్రావణి 895 మార్కులతోనూ, రెండవ సంవత్సరం సిఇసి గ్రూపులో విద్యనుభ్యసిస్తున్న బి. మౌనిక 817 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారని కళాశాల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, ప్రిన్సిపల్ బాలాజీ రాజు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 69శాతం, రెండవ సంవత్సరంలో 75 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం పట్ల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.


ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న అధ్యాపక బృందం

విజయభేరి మోగించిన గ్యారంపల్లి ఎపిఆర్‌జెసి

ప్రజాశక్తి-కలకడ/ కె.విపల్లి

ఎపిగురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయభేరి నిర్వహించినట్లు ప్రిన్సిపల్ చెన్నకేశవులు తెలిపారు. 2024 సంవత్సరం మార్చి పబ్లిక్ పరీక్షలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యా ర్థులు ఎంపిసిలో41, బైపిసి లో 39, ఎంఇసిలో 18 మంది మొత్తం 98 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 98 మంది పాసై నూరు శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసిలో 54 మంది, బైపిసిలో 38, ఎంఇసిలో 27 అనగా మొత్తం 119 మందికి 118 మంది పాసై 99 శాతం ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా.చెన్నకేశవులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో శ్రీ సాయిప్రభాస్ 983 సాధించి ప్రథమ స్థానంలో, ఎం.కుమార్ 980 సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు. బైపిసిలో శ్రీరామ్ కేశవతేజ 978 మార్కులతో, నేతాజీ సుమంత్ 978 ప్రథమ స్థానంలో నిలిచారు. కెపి.చంద్రశేఖర్ 975 సాధించి రెండవస్థానంలో నిలిచారు. ఎంఇసిలో డి.మనోజ్ 959 మార్కులతో ప్రథమ స్థానంలో, ఎన్.దివేష్‌కృష్ణ 952 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో పి.పవన్‌కుమార్ 464 మార్కులతో, గిరివర్ధన్, గురువర్ధన్, ప్రేమ్‌చంద్460 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా, బైపిసిలో అబ్దుల్‌సమీర్, పవన్ కుమార్‌రాజు 430 మార్కులతో ప్రథమస్థానంలో నిలవగా మనోజ్ కుమార్ 429 మార్కులతో రెండవ స్థానంలో నిలవగా, ఎంఇసిలో భరత్ 485 మార్కులతో ప్రథమ స్థానం, నరేంద్ర 480 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈసారి ఇంటర్ ఫలితాలలో గ్యారంపల్లి ఎపి గురుకుల కళాశాలలో వందకు వంద శాతం సాధించినందుకు ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు రామకృష్ణ ఆంజనేయులు,భూపతి, రమాదేవి, అన్నపూర్ణ, మస్తాన్‌వల్లి, హరినాథ్, కొండయ్య, రమేష్, ప్రిన్సిపల్ డాక్టర్ చెన్నకేశవులను ఎపిఆర్ఇఐ సంస్థ కార్యదర్శి ఉబేదుల్లా కళాశాల సందర్శించి ప్రిన్సిపల్‌ను సన్మానించి అభినందించారు.

ఇంటర్ విద్యార్థుల విజయదుందుభి

కలకడ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కలకడ ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 67 మంది విద్యార్థులకు గాను 49 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 74 మంది విద్యార్థులకు గాను 49 మంది విజయం సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో డి.మస్తాన్ 949 ఎస్.ఇస్రత్, భాను 918, బైపిసిలో ఝాన్సీ లక్ష్మి 911 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపిసిలో బి.అఖిల 442, ఎస్.సల్మాన్ , తార 437, బైపిసిలో ఎస్ మిన్హా433, ఎస్.సమ్రిన్ 426 మార్కులను సాధించడంతో ప్రథమ సంవత్సరంలో 67శాతం, ద్వితీయ సంవత్సరంలో 74 శాతం మంది పాసయ్యారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కలకడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మలాం షావలి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కస్తూరిభా విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో 32 మందికి గాను 29 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులయ్యారు. 91శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం 28 మందికి గాను 27 మంది పాసయ్యారు. 96శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో నాగరాణి 947 మార్కులు సాధించగా, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అఖిల 500 మార్కుల గాను 478మార్కుల సాధించినట్లు ప్రిన్సిపల్ అనిత తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 57 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 35 మంది ఉత్తీర్ణులు కాగా 62 శాతం సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 37 మంది పరీక్షలు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణులై 92 శాతం సాధించినట్లు ప్రిన్సిపల్ రమణయ్య తెలిపారు. స్థానిక సాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 20 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 12 మంది పాసైనట్లు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం నుంచి 42 మందికి 28 మంది పాసైనట్లు కరస్పాండెంట్ శ్రీరాములు తెలిపారు. సిఇసిలో నందినికి 863 మార్కులు పొందినట్లు తెలిపారు.

సత్తాచాటిన 'మదనపల్లె' కళాశాల విద్యార్థులు

మదనపల్లి : ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణంలోని శ్రీమదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంఇసి లో 500 మార్కులకుగాను జి.యక్షిత491, సిఇసిలో జి.గురుచరణ్486 మార్కులు సాధించారన్నారు. ఎంపిసిలో 470 మార్కులకు గాను సి.రెడ్డి లోకేష్ 462, అనిల్ కుమార్ 460, డి.జ్ఞానప్రియ, 459, డి.సాయి ప్రణతి 458, ఎన్.మౌనిక-458, డి.పూజిత 455, ఎన్.మహాలక్ష్మి 455, పి.రెడ్డి రేవతి 455, పి.హరీష్ 455 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 1000 మార్కులకుగాను కె.వందన-981,బి.వెన్నెల972, పి.నందిని 966, ఎం.శ్రీధర్ 960, జి.పుష్ప 960, బి.పల్లవి 956, యం.స్వాతి - 954, బైపిసిలో యస్.చిట్టి 974, సిఇసిలో సి.భావన 926 మార్కులు సాధించి సత్తా చాటారని అన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు,అధ్యాపకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

'రీజెన్సీ నలంద' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఇంటర్మీడియట్ ఫలితాలలో రీజెన్సీ నలంద విద్యార్థులు ప్రభంజనం సృష్టిస్తున్నారని, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి, ద్వితీయ ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారని. ఇందులో మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థిని తేజస్విని 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల సిఎఒ విజయ్ చందు తెలిపారు. మరి కొంతమంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మార్కులు సాధించారని తెలిపారు. ఎంపిసి మొదటి సంవత్సరం ఫలితాలలో సుహాన పీర్జోజ్ 464సాధించి రాజంపేట లోనే ప్రథమ స్థానం లో నిలిచిందని, అలాగే బైపిసి విభాగంలో సి.తేజస్విని 434, సిఇసి విభాగంలో ఎన్.సంధ్య 487 మార్కులు సాదించారన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి ఫతాలలో రుద్రారెడ్డి 978, బైపిసిలో విభాగంలో తానియా 966, సిఇసి విభాగంలో షాహినాబాను 934, మార్కులు సాధించి రాజంపేట పట్టణంలో టాపర్‌గా నిలిచారని తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్‌లు సాధించడం సంతోషదాయకమని అన్నారు. కార్పొరేట్ కళాశాలలకు మించి రీజెన్సీ నలంద విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలువడిన ఫలితాలే అన్నారు. విద్యార్థులు పై చదువుల్లో ఇంకా మంచి ర్యాంక్‌లు సాధించి, చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి వారు ధన్యవాదాలు తెలిపారు. పలితాలకు కారణమైన అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

ఆదర్శంగా నిలిచిన 'ఆదర్శ' విద్యార్థులు

ప్రజాశక్తి-రామాపురం


వి.కార్తీక్ సాయి(ఎంపిసి)974

మండలంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో మొదటి, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎపి మోడల్ కళాశాల విద్యార్థి కార్తీక్‌సాయి ఎంపిసిలో 1000కి 974 మార్కులు సాధించగా, బైపిసిలో ఎస్.కదిరున్ 939 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. రామాపురంలో 214 మంది పరీక్షలు రాయగా అందులో 83 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 167 మంది పరీక్షలు రాయిగా 68 ఉత్తీర్ణులు కాగా 99 మంది ఫెయిలయ్యారని తెలిపారు. ఎపి మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 68 పరీక్ష రాయగా 41 మంది, ద్వితీయ సంవత్సరంలో 61మందికి గాను 40 మంది విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరంలో 31 మందికి 25 మంది . రెండో సంవత్సరంలో 21 మందికి గాని 19 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఎపి గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 32 మంది పరీక్షలు రాయగా 17 మంది, ద్వితీయ సంవత్సరంలో 17 మంది పరీక్ష రాయగా 9 మంది ఉత్తీర్ణత సాధించిన చెప్పారు.

బాలికలదే పైచేయి

పెద్దమండ్యం : ఇంటర్ ఫలితాల్లో మండలంలో బాలికల అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ కాలేజీలో మొదటి సంవత్సరం 92 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 66 మంది ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరం 117 మంది విద్యార్థులు గాను 110మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. కలిచెర్ల ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సరం 88 మందికి గాను 60 మంది, రెండో సంవత్సరం 62 మంది, 55 మంది, కస్తూర్బా గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 30 మంది విద్యార్థులు గాను 28 మంది, రెండో సంవత్సరం 10మంది విద్యార్థులు గాను 10 మంది విజయం సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన గీతాంజలి విద్యార్థులు

రాజంపేట అర్బన్ : ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో గీతాంజలి కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల కరస్పాండెంట్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలియజేశారు. డి.వైష్ణవి ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్థిని 457, ఇ.ప్రియహాసిని 445, సి.వెంకటఅఖిల్ 443, ఎం.భాస్కర్ 426, సిఇసి గ్రూపులో ఎ.ధర్మతేజ 415 సాధించారని, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో బైపిసి గ్రూపులో వి.రాశి 938, జివి.నీలిమ, 933, కె.అభిషేక్ 908, ఎంపిసి గ్రూపులో ఎ.చక్రపాణి 902 మార్కులు సాధించినట్లు తెలిపారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతిభ చాటిన నారాయణ విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం వెలువరించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎ.తారకరామనాయుడు,ఎజిఎం డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకుగాను కె.యశస్విని 463, ఎస్.సాయినందిని, ఎస్.అర్బిన్‌తాజ్, ఎల్.రూహి జైబా, సుహానాలు సంయుక్తంగ 462 మార్కులు, బైపిసిలో 440 మార్కులకు గాను ఎస్.అతికాభాను 433 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలువగా, ఎ.మౌనిక 424 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో1000 మార్కులకుగాను 983, వి.సాయి మేఘన 981, బైపిసిలో వి.అక్షయ 977 మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారన్నారు. మొత్తం 74 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం విశేషమన్నారు. పట్టణంలో వరుసగా మూడు సంవత్సరాలు ఉత్తమ ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు. ఇంతటి అద్వితీయమైన ఫలితాలకు కారకులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఇందుకు దోహదపడిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.


ఉత్తమమార్కులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ తారకరామనాయుడు

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో 'వివేకానంద' రారాజు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు రారాజులుగా నిలబడ్డారని ఆ కళాశాల ప్రిన్సి పల్ డి.వి.సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వివేకా నంద కళాశాలలో సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూ పులలో సత్తా చాటారన్నారు. సీనియర్ ఎంపిసిలో 1000 మార్కు లకు 986 మార్కులతో ఎస్.ఫిర్ దోష్, 981 మార్కులు మహా లక్ష్మి, బి. సుప్రియలు, 979 భవాని భాయికి, 978 తేజ శ్వినికి వచ్చాయన్నారు. సీనియర్ బైపిసిలో మంజూషకు 960, నందినికి 939, కావ్యకి 924 రాగా, జూనియర్ ఎంపిసిలో 470కి 459 మార్కులతో డి.సుజిత్ రెడ్డి, 447 మార్కులతో సుజిత, వెంకట విమల ఉన్నారన్నారు. జూనియర్ బైపీసీ నందు 440కి గాను మానస 424, రెహనా బీ 422, శ్రావణి 418, తబసుమ్‌కు 410 మార్కులతో జూనియర్ సి.ఈ సిలో టి. వైష్ణవికి 500కు 460 మార్కులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

చాపాడు : మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి తెలిపారు. మొదటి సంవత్సరంలో 85శాతం, ద్వితీయ సంవత్సరంలో 89శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో ఎం నాగేశ్వరి 396/470, ద్వితీయ సంవత్సరంలో మహాలక్ష్మి 864/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆమె తెలిపారు. **గాయత్రి స్కూల్ పూర్వ విద్యార్థుల ప్రతిభ..** ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో గాయత్రి పాఠశాల పూర్వ విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 463/470 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థులైన ప్రణయసాయి, కె.హరినాథ రెడ్డి సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నంతగా రాణించాలని ఆకాంక్షించారు.

శ్రీవిద్య విద్యార్థుల విజయభేరి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక సూపర్ బజార్ రోడ్డులోని శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ సీనియర్, జూనియర్ ఫలితాలలో విజయభేరి మోగించారు. టౌన్‌ఫస్ట్‌గా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ రమణారావు, డైరెక్టర్స్ శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్ తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో సఫియా 434, ఎస్ మయుజ్ 431 మార్కులు సాధించి టౌన్ మొదటి రెండు స్థానాల్లో నిలిచారన్నారు. మొదటి సంవత్సరం బైపీసీలో తహసీన్ 427, రహమతున్నిసా 425, సానియా 421 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీ జూనియర్ విభాగంలో ఉషశ్రీ 463, టి సాహితీ 463, కెఎస్ నవాల్ 462, యోషితా 462, ఏ లిఖిత 462, వై గీతాంజలి 461, ఎం గాయత్రి 461, ఎస్ నస్రిన్461, సీనియర్ బైపిసి విభాగంలో వై హరిణి 982, మార్కులతో టౌన్ సెకండ్‌గా నిలిచిందన్నారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో యు భరత్ 9 85, కె ధరణిధర్ 985, ఎస్ అఫీషా 984, పి స్పందన 983, టి నందిని 9 83, కుమిదిని 983, ఎం తను 983, రేణుక లక్ష్మి 978, కరిష్మా 976 మార్కులతో విజయ భేరి మోగించారన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

శ్రీసాయి చైతన్య విద్యార్థుల ప్రభంజనం

పులివెందుల రూరల్ : ఇంటర్-2024 ప్రథమ, ద్వితీయ ఫలితా ల్లో పులివెందుల శ్రీసాయి చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టిం చారని కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అద్భుత ఫలితాలను సాధిస్తూ పులివెందుల గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. 2024 ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రియదర్శిని బైపీసీ విభా గంలో 960 మార్కులతో, ఎంఈసి విభాగంలో చరణ్ ప్రీతి 925, ప్రథమ సంవత్సరంలో గణిత విభాగంలో 448, బైపీసీ విభా గంలో హరీష్‌కుమార్ రెడ్డి 440, సీఈసీ విభాగంలో 414 మా ర్కులతో అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. 75 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన వివరించారు. ఈ ఫలితాలు సాధిం చడంలో సహకరించిన అధ్యాపక బృందానికి, తల్లి దండ్రులకు, విశేష కృషి చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన 'ఆదర్శ' విద్యార్థులు

వల్లూరు : స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించారని ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వై. ఇందు (ఎంపిసి) 913 మార్కులు సాధించగా ఆర్. పూజిత (బైపిసి)733, సి. అనుశ్రీ సిఇసి (895), రమణ (ఎంఇసి) 741 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు కె. స్పందన (ఎంపిసి) 393 , ఎన్. దివ్య సాయి (బైపిసి) 404, డి. శ్యామల (సిఇసి) 433 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థులు సత్తా

కడప అర్బన్ : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కడప శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ బి.నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిసిలో ఎస్.ఉమర్ ఫరూక్ 464/470 మార్కులకు కె.రేణుక 464, మహమ్మద్‌సాద్ 463, వెంకటసాయికృష్ణ 463, శ్రావన్ శ్రీనివాస్ కుమార్ 462, సఫియా 462, అసిఫా 461, హన్సిక 461, బైపిసి విభాగంలో 435/440 మార్కులు హృతికా, వసుంధర 434, సునంద 430, ఫరీకా మసురుర్ 430, అనిక అంబీర్ 429 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో దీపిక అపర్ణ 983/1000, దీపిక 980, జై శ్రీ 976, సుజిత 976, స్పందన 973 మార్కులు సాధించారు. అలాగే బైపిసి విభాగంలో గీతిక రెడ్డి 983,తన్మై 979, హర్షితా శరన్ 978, శ్రీలక్ష్మి 977, తేజస్వి బ్లస్సి 970 మార్కులు సాధించడంతోపాటు అత్యుత్తమ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారని తెలిపారు. పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకుల సాధన ధ్యేయంగా కృషి చేస్తూ ఇంటర్మీడియట్ పరీక్ష మార్కులు సాధనలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడఅనేది శ్రీ చైతన్య సంస్థ ప్రత్యేకత అన్నారు. విశిష్ట ప్రణాళిక, ఉత్తమ మెటీరియల్స్, అధ్యాపకుల నిరంతర కషి, ప్రోత్సాహమని ఆ సంస్థల డైరెక్టర్స్ సుష్మ, నాగేంద్ర కుమారులు తెలిపారు. ఘనత సాధించిన విద్యార్థి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని శ్రీ చైతన్య తిరుపతి డివిజన్ ఎజిఎం బివి ప్రసాద్, డీన్ కేజీ ప్రసాద్, విజయ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్, అడ్మిన్ ఆఫీసర్లు సి.మనోజ్ కుమార్, వి. మల్లికార్జున స్వామి, వైస్ ప్రిన్సిపల్స్ ఎం .రాజా, వి. శివప్రసాద్ అభినందించారు.

ఇంటర్‌లో 'గౌతమ్' అత్యుత్తమ ఫలితాలు

బద్వేలు : సీనియర్ ఇంటర్‌లో తమ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని యాజమాన్యం పేర్కొన్నారు. ఎంపిసిలోశశికళ (979), భూమిక (976), సమత (976), బైపిసి గ్రూప్‌లో విజయలక్ష్మి (914) మార్కులతో పాటు 18 మంది విద్యార్థులు 900పైగా మార్కులు సాధించారని, జూనియర్ ఇంటర్ ఎంపిసి గ్రూప్‌లో వెంకట సాయి రామ్ (459), పూర్ణిమ శ్రీ సాయి (459), వెంకట సాయి బృందా (456) మార్కులు సాధించగా 21 విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఇంతటి విజయానికి దోహదమైన విద్యార్థులకు అధ్యాపకులకు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల జోరు

ఇంటర్ ఫలితాల్లో పట్టణానికి చెందిన డాక్టర్.బిజెఎస్ఆర్, సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాలల విద్యార్థులు జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో పఠాన్ సాజిద్ 464/470 టౌన్ ఫస్ట్, ఎస్. రామ మోక్షిత 461/470 టౌన్ సెకండ్, యం . శ్రీ కళ 460/470 టౌన్ థర్డ్, ఎస్.కార్తీక్ నాథ్ రెడ్డి 459/470 టౌన్ ఫోర్త్, ఎం.కిరణ్ 458/470 టౌన్ ఫిఫ్త్, పి. అక్షయ 458/470 టౌన్ ఫిఫ్త్, ఆర్ .లిఖిత 457/470 టౌన్ ఫిఫ్త్, ఎ . సుమంత్ కుమార్ రెడ్డి 457/470 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో వై. వరుణ్ కుమార్ 430/440 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనిలిచారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంసిపి విభాగంలో యం. వంశీ వర్ధన్ రెడ్డి 982/1000 టౌన్ ఫస్ట్ షేక్ మసీర భాను 981/1000 టౌన్ సెకెండ్ టి. స్రవంతి 981/1000 టౌన్ సెకెండ్ కె. మం జుశ్రీ 981/1000 టౌన్ సెకెండ్ బి. ఆర్.పీరాన్ భాషా 981 /1000 టౌన్ సెకెండ్ సీనియర్ ఇంటర్ బైసిపి విభాగంలో ఎ. మౌనిక 963/1000 టౌన్ ఫస్ట్ జి.శృతిక 955/1000 టౌన్ సెకెండ్ సాధించి టౌన్ టాపర్స్‌గా నిలిచారు. వీరిని డాక్టర్ బిజెయస్‌ఆర్ జూనియర్ కళాశాల, సుభాష్ గా యత్రి జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అభినందించారు.

నారాయణ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కడప అర్బన్ : ఇంటర్ పరీక్ష ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని డిజిఎం రామ మోహన్ రెడ్డి, కోర్ డీన్ చంద్ర కిషోర్ రెడ్డి, ప్రిన్సిపల్ మురళీమోహన్ వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిసి మొదటి సంవత్సరం ఫలితాలలో సుధీర్ కుమార్ రెడ్డి 466, షర్మిల 466, అంజలి 466, సృజన 465, మాధురి 465, వీర భువనేశ్వర్ రెడ్డి 465, శ్రీలేఖ 464, ధనుష్ 464, మోక్షిత 464, నితిన్ రెడ్డి 464, హరికిషన్ రెడ్డి 464, రిషిత 464, మహమ్మద్ హుస్సేన్ 464, సాకేత్ రాంరెడ్డి 464, వెంకట నందిని 464, చరిత 464 మార్కులు సాధించారని చెప్పారు. బైపిసిలో పల్లవి 435, జ్యోత్స్న 435, మహమ్మద్ అలీ ఖాన్ 435, చరణ్ చౌదరి 433, ఛార్విత రాజ్ 433 మార్కులు సాధించారని తెలిపారు. తృతీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీలో వైశాలి 987, లలిత 987, సునంద 987, ఉమామహేశ్వర్ రెడ్డి 987, బైపీసీలో మేఘన 986, రమ్య సాయి 986, అశ్విన్ భాను 985 మార్కులు సాధించాలని పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్స్ రాఘవ రెడ్డి సుధాకర్ రెడ్డి సౌజన్య సుమన్ ఎజిఎం చెన్న కృష్ణారెడ్డి వెంకట రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి కేశవరెడ్డి అభినందించారు.

శ్రీ చైతన్య అకాడమీ సంచలనం

కడప అర్బన్ : ఇంటర్ పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య అకాడమీ సంచలన ఫలితాలు నమోదు చేసిందని కరస్పాండెంట్ మల్లికార్జున తెలిపారు. సీనియర్ వైసిపిలో నఫీసా ఖాన్ 989 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిందని పేర్కొన్నారు. ఎంపిసిలో విదిష 986 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. సీనియర్ బైసిపిలో రిషిత 983, ఎంపిసిలో మెహతా తాజ్ 982, సాబీర 981, ఎంపిసిలో శ్వేత 968, విజయదుర్గ 95 మార్కులు సాధించారని పేర్కొన్నారు. జూనియర్ ఎంపిసిలో అనూష, విష్ణు లోహిత, నందిని 462 మార్కులు సాధించారని తెలిపారు. బైసిపిలో ఆయేషా, సభ 43 మార్కులు అమీనా 430 మార్కులు సాధించారని చెప్పారు. ఎంఇసిలో డింపుల్ కుమారి 464, అలీషా సుల్తానా 461, సిఇసిలో సమీరా 481, ఆఫీఫా అంజుమ్ 480 మార్కులతో జిల్లా టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ రామచంద్ర నాయుడు, ప్రిన్సిపల్ రమేష్ అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ మార్కులు

ఎర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి తెలిపారు. రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో నాగ పద్మజ అనే విద్యార్థినికి 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిందని, మొదటి సంవత్సరంలో శ్రీరామ్ 470 మార్కులకు గాను 457 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. మొదటి సంవత్సరంలో 52 శాతం, రెండవ సంవత్సరం 68 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మంచి మార్కులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం



పులివెందుల రూరల్ : విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ నారాయణరెడ్డి



కడప అర్బన్ : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ నాగరాజు



కడప అర్బన్ : విద్యార్థులను అభినందిస్తున్న కాలేజీ యాజమాన్యం



బద్వేలు : విద్యార్థులతో బిజెఎస్ఆర్ కళాశాల యాజమాన్యం



రాజీనామా పత్రాలను చూపుతున్న వాలంటీర్లు

19 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బొల్లవరం 1వ వార్డు సచివాలయ పరిధిలోని 19మంది వాలంటీర్లు శనివారం సామూహిక రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు సేవలందించేందుకు వాలంటీర్లుగా నియమించారన్నారు. ప్రస్తుతం దుష్టచతుష్టయం తాము పేదలకు సేవచేయకుండా ఆపారని, ఇందుకు నిరసనగా తాము రాజీనామా చేశామన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడేందుకు, రాచమల్లు ప్రసాదరెడ్డి గెలుపునకు తామందరం కృషి చేస్తామన్నారు. వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో తాము కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.



దాతలకు స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎసి

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకునే భక్తులకు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పులంపేట మండలం రామసముద్రం వాస్తవ్యులు పోలి గంగయ్య ధర్మపత్ని కనకమ్మ గారి కుటుంబ సభ్యులు రూ.1,00,500 విరాళం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. విరాళాలు అందించిన వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం, శేష వస్త్రం అందజేశామన్నారు. చైర్మన్ కావలి క్రిష్ణతేజ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - చక్రాయపేట

33/11కె.వి చక్రాయపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 08:15 నుండి 11:30గం.ల వరకు (ఎల్‌సి) తీసుకున్నట్లు ఎఇఇ ప్రవీణ్‌కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయములో ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపేస్తామని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

ఆర్‌సిడిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా అర్జున్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శిగా ఎద్దుల అర్జున్‌మోహన్‌రెడ్డిని నియమించినట్లు ఆర్‌సిడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కుటుంబ సభ్యులకు, రెడ్లలో ఉండే పేద వారికి ఎలాంటి సమస్యలు వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.



బాధ్యతాపత్రాలు తీసుకుంటున్న అర్జున్‌రెడ్డి

తాగునీటికి తిప్పలు

కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ బోర్లే ఆధారం

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని చిలేకంపల్లి గడ్డంవారిపల్లె గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. ప్రస్తుతం భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. ఈ పరిస్థితుల్లో తాగు నీటి సమస్య తీవ్రమైంది. గ్రామవాసులు మంచినీటి కోసం కిలోమీటరు ఉన్న వ్యవసాయ బోర్ల వద్దకు వెళుతున్నారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గంటల తరబడి వేచి తాగునీటిని తెచ్చుకుంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఏమీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడంతో తాగునీటి సమస్య తీవ్రమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదని వాపోతున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మూగజీవులైన ఆవులు, గేదెలు తాగునీటి కోసం అల్లాడిపోతున్నాయని తెలిపారు. కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని సరఫరా చేసే నాథుడే కరువయ్యారని గడ్డంవారిపల్లె ప్రజలు వాపోతున్నారు. ఎన్నికలు వస్తే అది చేస్తాం.. ఇది చేస్తామని హామీలు ఇచ్చారేతప్ప కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసే నాథుడే ముందుకు రాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



వ్యవసాయ బోరు వద్ద తాగునీటిని పట్టుకుంటున్న మహిళలు



కిలోమీటరు నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న మహిళలు

అరాచకపాలనను తరిమి కొట్టాలి



ప్రచారం చేస్తున్న వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని టిడిపి అభ్యర్థి వరదరాజులరెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి లేదన్నారు. విభజిత రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన చరిత్ర జగన్‌ది అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు సమాన స్థాయిలో అమలు కావాలంటే టిడిపిని గెలిపించాలని ఆయన కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు ముక్తియార్, రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు మహమ్మద్‌గౌస్, మురళీధర్‌రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు సుధాకర్, నాయకులు జంబాపురం రామాంజనేయులు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ వన్నేష్ సుబ్బరాయుడు శంకర్‌రెడ్డి, రమణ, రాజేష్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైసిపి ప్రభుత్వమేనని, రాష్ట్ర ఆర్థిక వనరులను దోచుకోవడంలో జగన్మోహన్‌రెడ్డికి తెలిసిన నైపుణ్యత మరెవరికీ తెలియదని యువ నాయకుడు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు చేసినన్ని అక్రమాలు ఎవరూ చేయలేదన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని, నేడు అదే మద్యం అమ్మకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు. టాక్స్ ఎగవేత, బ్రాండ్‌లో క్వాలిటీ లేదన్నారు. ఈ ఎన్నికలలో కూడా ఎక్కడా మద్యపాన నిషేధం గురించి మాట్లాడలేదన్నారు. తమకు వాలంటీర్లపై ఎలాంటి ద్వేషం లేదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నంద్యాల వరదరాజులరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మైదుకూరు : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తేనే మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు మాచుపల్లి రామచంద్ర నాయుడు, మైదుకూరు తెలుగు యువత అధ్యక్షులు మాచుపల్లి రమేష్ నాయుడు తెలిపారు. జాండ్లవరం విఆర్ఒ కాలనీలో శనివారం వారు టిడిపి మినీ మేనిఫెస్టోలను ప్రజలకు వివరించారు. పుట్టా సుధాకర్ యాదవ్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బూత్ ఇన్‌ఛార్జి శిఖామణి, గంగాధర్, మాచుపల్లి శ్రీనివాసుల నాయుడు, మాలికే చంద్రబాబు, వంకర గంగయ్య, గంట వెంకటేష్, ప్రతాప్, నాగ, ఓబులేష్, సంబటూర్ సురేష్ పాల్గొన్నారు.


జగన్ హయాంలోనే అందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయని వైసిపి మండల ఎన్నికల ఇన్‌ఛార్జి వీర శివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బిధనంచర్ల గ్రామంలో శనివారం స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా జగన్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బిఎన్ బ్రహ్మానందరెడ్డి, జెడ్పిటిసి రూన్సీరాణి, నాయకులు కేశవరెడ్డి పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లెలో వైసిపి ప్రచారం

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో మాజీ కౌన్సిలర్ రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్‌రెడ్డిలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో పేదల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక పథకాలు రూపొందించి, వాటి అమలుకు దృఢ సంకల్పంతో పనిచేసి, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎం చేయాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్‌రెడ్డిని, వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించి సంక్షేమ రాజ్యాన్ని సృష్టించేందుకు సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్లు కిషోర్, చంద్రమౌళి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డానియల్ బాబు, నాయకులు బండల మురళి, నాగరాజు, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మనోహర్‌రెడ్డి

నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం పలు నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీయ పకిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి చిన్నారులచే క్లాసికల్, జానపద, వెస్టర్న్ వంటి నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

తారక మంత్రం పారాయణం

చక్రాయపేట : నాగుల గుట్టపల్లి, దేవర గుట్టపల్లి మధ్యలో వెలసిన శ్రీ రాముని తల్లి దండ్రులైన కౌసల్య, సుమిత్ర, కైకేయి, దశరథ మహారాజు దేవస్థానంలో శని వారం శ్రీరామ మంత్రం లక్ష పారాయణం నిర్వహించారు. మూడేళ్ల నుంచి ప్రతి శని వారం స్వామివారి అన్న ప్రసాద విని యోగం జరుగుతుంది. ఎంపిడిఒ కార్యాల యంలో పనిచేస్తున్న నాగేంద్ర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగవత ఉత్తములు నారాయణరెడ్డి, ఓబయ్య, రాజు, శివరామిరెడ్డి, రాఘవరెడ్డి, రాధమ్మ, లక్ష్మీదేవి, ఆలయ ధర్మకర్త రామసుబ్బయ్య, నెరుసుపల్లె మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య పాల్గొనగా, దశరథ మహారాజు స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

పలు ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలోని పలు ప్రాంతాలలో విభిన్నప్రతిభావంతుడైన జనార్ధన్‌రెడ్డి మొబైల్ వ్యాన్ ద్వారా ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం ప్రధాన కూడళ్లు, వివిధ పాఠశాలల వద్ద ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. విభిన్న ప్రతిభావంతుడైనప్పటికీ మనోధైర్యాన్ని కోల్పోకుండా నలుగురికైనా ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఏదో విధంగా స్వచ్ఛంద కార్యక్రమాల్లో జనార్ధన్‌రెడ్డి పాల్గొంటారు. ఈ సందర్భంగా పలువురు అభినందిస్తున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వేంపల్లె

ఆవోపా ఆధ్వర్యంలో ఆదివారం హోమియో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘ అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్‌కుమార్ తెలిపారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఆవోపా ద్వారా పేదలకు వివిధ రకాల వైద్య సేవలతోపాటు ఇతర సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కడపకు చెందిన డాక్టర్ క్రిష్ణపాటి శేషఫణి హాజరు అవుతున్నట్లు చెప్పారు. వైద్య శిబిరం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని రోగులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గుండెపోటుతో ఎపిజిబి అసిస్టెంట్ మేనేజర్ మృతి

పులివెందుల రూరల్ : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రామ్మోహన్‌రావు శని వారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పులివెందుల పట్టణంలో నివాసం ఉంటూ జిల్లా ప్రధాన కేంద్రంలో ఇన్‌స్పెక్షన్‌గా విధులు కొనసాగిస్తున్నారు. గురువారం రాత్రి రామ్మోహన్ రావుకు చాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వైద్య చికిత్స కోసం వెంటనే పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో చికిత్స పొందుతూ రామ్మోహన్‌రావు మృతి చెందారు.



రామ్మోహన్‌రావు (ఫైల్‌ఫోటో)

ప్రతి విద్యార్థీ క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి- రాయచోటి

ప్రతి విద్యార్థీ క్రమశిక్షణ, ఏకాగ్రత పట్టుదలతో ముందుకు వెళ్లాలని ఇంపాక్ట్ ప్రతినిధి నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో పాలిసెట్–2024 ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కోర్సులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేషనల్ సంబంధిత సంస్థ ఇంపాక్ట్ ప్రతినిధి నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల కనపరిచి కోర్సు మొదటి సంవత్సరం నుంచి ప్రణాళికను సిద్ధం చేసుకుని అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో మారుతున్న మార్పులను గమనిస్తూ అన్ని అంశాలలో మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరక్టర్ మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగం భవిష్యత్తును శాసిస్తుందని, పాలిటెక్నిక్ కోర్సు ఎంచుకున్న, విద్యార్థులకు అపార ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ నందు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ విభాగాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పాలీసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత పొందిన ప్రతి విద్యార్థికీ కళాశాల ఫీజు ప్రభుత్వమే భరిస్తుందని, అకడమిక్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. కళాశాలలో అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఈ సెట్‌కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. మొబైల్ వినియోగం, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాలిటెక్నిక్ అడ్మిషన్, కోర్సు తదితర అంశాలపై వివిధ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ విభాగపు ఇంచార్జ్ వి.ప్రతాప్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఇంటికి పంపండి : కాంగ్రెస్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న అల్లాబకాష్

ప్రజాశక్తి - రాయచోటి

పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన అందించిన వైసిపి, కూటమి అభ్యర్థులను ఇంటికి పంపాలని రాయచోటి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి షేక్. అల్లాబకష్ అన్నారు. కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాల్టీ పరిధిలోని మాసాపేట, గొల్లపల్లిలో అయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి హస్తంగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రజలకు ఇష్టం లేని ఏ బిల్లు పెట్టినా మద్దతు తెలుపుతున్న బిజెపి దత్తపుత్రులు జగన్, బాబు పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లం తయ్యే రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం, మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద ఇంటికి మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు నగదు బదిలీ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, యువ వికాసం ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తుందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కూలి రోజుకి రూ.400, వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4 వేలు పెన్షన్ వికలాంగులకు నెలకు రూ.6 వేలు, పెన్షన్, రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ, రైతులకు పంట పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర అందిస్తామని చెప్పారు. ఆంధ్రప్ర దేశ్‌కు 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి అల్లా బకష్ తెలియజేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమణమ్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖాదర్, ఎస్‌సిజిల్లా అధ్యక్షుడు మంజునాథ, జిల్లా సెక్రెటరీ అమీర్‌బాష, పలువులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ సాధనే లక్ష్యం : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి–పీలేరు



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి మన మద్దతు ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ తెలిపారు. శనివారం పీలేరులో నియోజకవర్గ ఎంఎస్‌పి బాధ్యులు గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వ హించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ విశిష్ట అతిథులుగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌ఛార్జి దుమ్ము చిన్న మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ నేడో రేపో సుప్రీంకోర్టులో జరగబోతుందన్న వాతావరణం వచ్చిందంటే అది కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్‌షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవేనని, వారికి ఎప్పుడూ మాదిగ జాతి రుణపడి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిఎ కూటమిలో తెలుగుదేశం ఉందని, అందులోనూ షెడ్యూల్ కులాల వర్గీకరణకు గతంలోనూ, ప్రస్తుతం కూడా మద్దతు ఇస్తానని ప్రత్యక్షంగా హామీతో పాటు మాదిగల అభివద్ధికి 35 అంశాలను పరిగణలోకి తీసుకుని అమలు పరుస్తానని, మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ భేటీలో నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా హామీ ఇవ్వడం, ఇదే విషయాన్ని రాష్ట్రంలో టిడిపి నిర్వహిస్తున్న బహిరంగ కార్యక్రమాల్లోనూ చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా వ్యక్తం చేయడం చాలా సంతోష దాయకమన్నారు. పీలేరు నియోజకవర్గ స్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులతో వర్కింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ నాయకత్వంలో మరింత మంది మాదిగలను కూడగట్టుకుని గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మాదిగలు ఏ విధంగా అభివృద్ధి చెందారు, వైయస్సార్‌సిపి గవర్నమెంట్ లో ఏమి నష్టపోయారు అనే అంశంపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించి, ఎన్డీఏ కూటమి తరపున పీలేరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, పీలేరు నియోజకవర్గ ఎం.ఎస్.పి ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జి సంధి పాకుల ఎర్రయ్య, కో–ఇన్‌ఛార్జి ముల్లంగి రెడ్డప్ప, ఎంఆర్‌పిఎస్ కో–ఇన్‌ఛార్జి అమరాల వెంకటరమణ, సీనియర్ నాయకులు గండికోట హుస్సేనయ్య, ఎంఇఎఫ్ నాయకులు రవీశ్వర, తదితర నాయకులు పాల్గొన్నారు.



రాంప్రసాద్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : 'మండిపల్లి'

ప్రజాశక్తి - రాయచోటి

తెలుగు దేశం పార్టీతోనే అబివృద్ధి సాధ్యమని అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి మాసాపేట మునప్పగారిపల్లెలో 34వ వార్డులో ప్రచారం ప్రారంభించారు. ఆయనకు వార్డు నాయకులు, ప్రజలు పూలదండలు, బాణసంచాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ కరపత్రాలను పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తున్న తనను, ఎన్డీఏ కూటమి అభ్యర్థి నల్లా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డుకు చెందిన ముఖ్య నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు మండిపల్లి సుగవాసి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

వడ్డెర్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రాయచోటి

ఆదివారం నిర్వహించబోయే వడ్డెర ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని వడ్డెర సంఘం నాయకులు జీవానందం, నాగముని శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సంచార జాతులైన వడ్డెరలు రాజ్యాధికారం లేక ఎదుర్కొంటున్న సమస్యలు కోల్పోయిన హక్కుల కోసం రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్యమిస్తామని వడ్డెర నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అజయ్ రెసిడెన్సీలో నిర్వహిస్తామన్నారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా కులస్తుల వద్దకు సుడిగాలి పర్యటన చేసి వందకుపైగా వడ్డెపల్లెలను సందర్శించి ఆహ్వా నించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 శాతం ఓటర్లున్నా, రాజకీయంగా 2 శాతం కూడా ప్రాధా న్యత లేక ఓట్లయంత్రాలుగా మిగిలి పోయామని వాపోయారు. కార్యక్రమంలో నాగార్జున, చంద్రశేఖర్, రామారావు, శివప్రసాద్, కోటి, నారాయణ, రామక్రిష్ణ, సూరి రెడ్డెయ్య, మారుతి తీశంకర్, శ్రీనివాసులు, శ్రీరాములు, రాంప్రసాద్, రామచంద్ర, రమణ, రామాంజులు వెంకటరమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవానందం

ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు ప్రత్యేక సేవలు



గర్భిణులకు సలహాలిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి–పీలేరు : ప్రభుత్వాసుపత్రుల్లో అపాయకర స్థితిలోని గర్భిణులకు ప్రత్యేక సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పీలేరు పద్మావతి నగర్లో పండంటి బిడ్డకోసం ప్రత్యేక ఆరోగ్య సేవల గూరించి గర్భవతులకు వివరించారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, ఉపకేంద్ర ఆరోగ్య సేవలు, ప్రతి నెల ప్రత్యేక ఆరోగ్య పరీక్షలతో కూడిన ప్రధాన మంత్రి మాత ృత్వ సురక్షిత అభియాన్ లాంటి ప్రతిష్టాత్మక ఆరోగ్య సేవల ద్వారా అందే మెరుగైన ఆరోగ్య సేవలు వినియోగించుకోవాలని అన్నారు. పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ సేవలతో పాటు, శస్త్రచికిత్స సేవలు, గర్భిణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు సదా మీ ఆరోగ్య సేవలు అందివ్వడం కోసం అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ వైద్య సేవలు పొంది తల్లి బిడ్డల మరణాల నివారణకు సహకరించాలని డాక్టర్ కోరారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ, ఎఎన్ఎం జయకుమారి, సిహెచ్ఓ అయేషా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేట టిడిపిలో ఆరని నిరసన సెగలు



- 'బత్యాల' బాట ఎటువైపో...?
- అధినేత నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకోక తప్పదా
- స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచే అవకాశం?



సుగవాసి సుబ్రమణ్యం



బత్యాల చెంగల్రాయుడు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎన్‌డిఎ కూటమిలో భాగంగా టిడిపి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా రాయచోటికి చెందిన సుగవాసి సుబ్రహ్మణ్యంను ప్రకటించినప్పటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల అసమ్మతి సెగలు రగులుతూనే ఉన్నాయి. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు అనుచరులు బత్యాలకు టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురై పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. బత్యాల వైపే తమ ప్రయాణం అంటున్నారు. బత్యాల మాత్రం అసెంబ్లీ టికెట్ తప్ప బంగారు కిరీటం తన నెత్తిన పెట్టినా తనకు అవసరం లేదని కరాఖండిగా చెప్తున్నారు. నియోజకవర్గంలో తన క్యాడర్‌తో కలిసి ఇంటింటికీ కలియదిరుగుతూ "ఇంటింటికీ బత్యాల" అనే కార్యక్రమం ద్వారా తనను గెలిపించాలని, ఆదరించాలని కోరుతుండటం వెనుక మర్మమేంటో టిడిపి క్యాడర్‌తో పాటు నియోజకవర్గ ప్రజలకు అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. టిడిపి అసలైన క్యాడర్ బత్యాల వెనుక నడవడంతో ఆయనను కాదని మొండిగా ముందుకెళ్తే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బొక్కబోర్లా పడడం ఖాయమని తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. శుక్రవారం ఎన్‌డిఎ కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి రాజంపేటలో ఆత్మీయ సమావేశానికి విచ్చేసి బత్యాలను కలిశారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు నుంచి కార్యకర్తలు వరకు అందరినీ కలుపుకొని పోతున్నా.. బత్యాలను, ఆయన అనుచరులను మాత్రం కలుపుకుపోయే ఆనవాళ్లు కనిపించడం లేదు. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ కలిగి, సీనియర్ నాయకులైన బత్యాల పార్టీకి దూరమైతే జరిగే నష్టం తీవ్ర స్థాయిలో ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో కూడా టిడిపి అధిష్టానం బత్యాల విషయంలో మౌనం వహించడం వెనుక అంతర్యమేంటో తెలియరావడం లేదనే చర్చ సాగుతోంది. బత్యాల విషయంలో నిర్లక్ష్యానికి అధినేత చంద్రబాబు నాయుడు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నెల 18న సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ దశ ప్రారంభం కానుండగా బత్యాల తన కార్యాచరణ అదే రోజున వ్యక్తపరుస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. టిడిపిలో కొనసాగుతారా లేదా తన క్యాడర్ నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని చెప్పినట్లుగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా అన్నది 18వ తేదీతో తేటతెల్లమవ్వనుంది.

పురోగతే!

ప్రజాదృష్టి

ఇంటర్ ఫలితాల్లో ఆశించిన పురోగతి కొరవడింది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కడప, అన్నమయ్య జిల్లాలు 22, 23వ స్థానాల్లో నిలిచిన నేపథ్యం స్వల్ప ఉపశమనాన్ని కలిగించింది. ఆశించిన ఫలితం సాధించలేదనేది కఠిన వాస్తవం. జిల్లాల పున ర్విభజన నేపథ్యంలో విద్యార్థులపై కేంద్రీకరణ పెరుగడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం స్వల్పంగా పెరిగిందని చెప్ప వచ్చు. కడప, అన్నమయ్య జిల్లాలు వరుస స్థానాలను సాధిం చడం ఆసక్తిని కలిగించింది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ ముఖ్య మంత్రి జగన్ సొంత జిల్లాలో ఉత్తమ ఫలితాలను రాబట్టు కోవడంలో పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు. రెగ్యులర్ ఆర్ఐఒలను నియమించకపోవడం, టెన్త్ పబ్లిక్ పరీక్షల తరహా వాతావరణాన్ని ఏర్పరచడం ద్వారా సీరియస్ వాతావరణాన్ని ఏర్పరిచి ఉండాలి. ఇటువంటి ప్రయత్నమేదీ చేయలేదని చెప్ప వచ్చు. ఎఫ్ఎసి పద్ధతిలో ఆర్ఐఒను నియమిం చడాన్ని పరి శీలిస్తే ఇంటర్ విద్యాశాఖ సీరియస్‌గా తీసుకోలేదనే విషయం వెల్లడవుతోంది. ఇటువంటి నిర్లక్ష్య వాతావరణంలో ఇంతకు మించి ఫలితాన్ని సాధించడం ఎవరికీ సాధ్యం కాదని చెప్ప వచ్చు. దీనిపై గతంలో ఆర్ఐఒలను సంప్రదిస్తే విజయవాడ, నెల్లూరు, గుంటూరు జిల్లాలకు ఉత్తమ విద్యార్థులు (క్రీమ్) వెళ్లి పోయిందని, తద్వారా ఇంతకు మించిన ఉత్తీర్ణత సాధించడం కష్టమనే సమాధా నం లభించేది. టెన్త్ పబ్లిక్ పరీక్షల తరహాలో ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేకదృష్టి సారించడం ద్వారా మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశాన్ని ప్రస్తావిస్తే సమాధానం లభించడం లేదు. ప్రస్తుత ఏడాది జూనియర్ ఇంటర్‌లో 55 శాతం, సీని యర్ ఇంటర్‌లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది టెన్త్ ఉత్తీర్ణతను పరిశీలిస్తే 85 శాతం పైగా సాధించారు. ఇంటర్‌లో ఎందుకు ఫలితాలు రావడం లేదో జిల్లా, రాష్ట్ర ఉన్న తాధికారులు ఆలోచించుకోవాలి. ఈయే డాది ఇంటర్ విద్యా శాఖ జయీభవ అనే కార్యక్రమాన్ని తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించామని చెబుతున్న అధికారులు, ఇంతకు మించిన ఫలితాలు సాధించ డానికి ఎటువంటి వ్యూహాన్ని అవలంభించాలో ఆలోచించాల్సిన అవ సరం ఉంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అట్టడుగు స్థానాల నుంచి రెండవ స్థానంలో కడప, అన్నమయ్య జిల్లాలు నిలు స్తున్నాయి. దిగువ స్థాయి గణాంకాలను తలకిందులు చేయాల్సిన రోజులు ఎప్పటికి సిద్ధిస్తాయో వేచి చూడాల్సి ఉంది. తాజా ఇంటర్ ఫలితాలు అంకెల్లో చెప్పుకోవడానికి రెండు మెట్లు పైకి ఎక్కడం మినహా ఆశించిన పురోగతి సాధించక పోవడం ఆందోళన కలిగించింది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ 2025 నాటికి మరింత మెరుగైన ఫలితాల్ని రాబట్టుకోవడానికి ఎటువంటి వ్యూహాల్ని అమలు చేయాలో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కాంగ్రెస్‌తోనే ఉక్కు పరిశ్రమ సాధ్యం : పిసిసి

ప్రజాశక్తి-వేంపల్లె

కడప ఉక్కు కర్మాగారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి అన్ని హంగులు ఉన్నట్లు చెప్పారు. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు నిరుద్యోగ పరిస్థితి ఉందన్నారు. చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు, మైలవరంతో పాటు అనేక మండలాల్లో కావాల్సిన భూమి ఉందని చెప్పారు. గండికోట, మైలవరం, బ్రహ్మ సాగర్, సోమశిల జలాశయాలు ఉండగా విద్యుత్‌కు సంబంధించి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉందన్నారు. భూమార్గం, రైలు మార్గం, జలమార్గం, విమానమార్గం కలిగి ఉన్నట్లు చెప్పారు. సున్నపురాయి, డైనమైట్ తో పాటు కొంతమేర మాగ్నెట్ బళ్లారి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో ఉన్నట్లు చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ కు అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నోచుకోలేదని చెప్పారు. 13వ షెడ్యూల్ ప్రకారం విభజన జరిగిన 6 నెలల లోపు కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింటే జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయ్యేదని చెప్పారు. జిల్లాతో పాటు రాయలసీమ వ్యాప్తంగా ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు వచ్చి ఉండేవని తెలిపారు. నిరుద్యోగ కుటుంబాలు బాగుపడేవన్నారు. అయితే దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి నోచుకోలేదన్నారు. విభజన జరిగిన 10 సంవత్సరాలైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చావుకబురు చల్లగా పంపినట్లు కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యం కాదని లిఖితపూర్వక సమాధానం ఇచ్చిందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు ప్రైవేటు రంగంలో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామని ప్రగల్భాలు పలికినట్లు విమర్శించారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రభుత్వం మైలవరం మండలంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిందని చెప్పారు. అయితే ఒక్క అడుగు కూడా ముందుకు పడక పోవడంతో పాటు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఎన్నికల తర్వాత టిడిపి ప్రభుత్వం కాలగర్భంలో కలిసి పోయిందని అన్నారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ల, కన్యాతీర్థం వద్ద శంకుస్థాపన చేశారని, ఒక అడుగు ముందుకు పడలేదన్నారు. మళ్లీ సిఎం జగన్ 2023లో శంకుస్థాపన చేశారన్నారు. చెల్లికి చేయాలి పెళ్లి మళ్లీ మళ్లీ అన్నట్లుందని జగన్ వాలకమని విమర్శించారు. జిల్లాలో స్టీల్ ప్లాంట్ కావాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

'హరిద్రా ఘటనం'తో శ్రీరాముని కల్యాణోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలు శనివారం 'హరిద్రా ఘటనం'తో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది తొలిసారిగా టిటిడి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు సుమారు మూడు కిలోల పసుపును పోసి జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ సాంప్రదాయబద్ధంగా రోలులో దంచారు. అంతకుముందు గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలను అర్చక స్వాములు సశాస్త్రీయంగా చేశారు. అర్చకులు శ్రవణ స్వామి మాట్లాడుతూ భగవత్ విజ్ఞాపనతో హరిద్రా ఘటనం కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. తద్వారా శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లకు నాంది పలికినట్లు అయిందన్నారు. అనంతరం ఈ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను భక్తులకు తెలియజేశారు. పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు కల్యాణం నాడు నిర్వహించే స్నపనం, తలంబ్రాలు తయారీకి ఉపయోగిస్తారన్నారు. జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ ఈ సాంప్రదాయ పసుపు దంచే కార్యక్రమంలో మహిళా భక్తులు



పసుపు దంచుతున్న అర్చకులు, మహిళలు

ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నమాచార్య కళాకారుల బృందం సందర్భానుసారంగా రామ భజనలను కీర్తించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చక స్వాములు రాఘవాచార్యులు, ఒంటిమిట్ట ప్రత్యేక అధికారి ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు మనోజ్, పవన్ల, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



హనుమంత వాహనంపై విహరిస్తున్నరామయ్య

హనుమంతునిపై రామయ్య విహారం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన వాల్మీకిక్షేత్రంలోని శ్రీపట్టాభిరాముడి క్రోధినామ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం సీతాసమేత పట్టాభిరాముడు తన ప్రియభక్తుడైన హనుమంతునిపై పుర వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామిని మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, పంచాంగ శ్రవణం, కొలువు, అర్చన అనంతరం ఉదయం 8 గంటలకు స్వామివారిని ముత్యపు పందిరి వాహనంపై పురవీధుల్లో విహరించారు. ఈ సందర్భంగా అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ చంద్రుడికి ప్రీతిగా ఈ వాహన సేవను నిర్వహిస్తున్నట్లు, చంద్ర గ్రహ దోష పీడితులు ఈ వాహన సేవలో పాల్గొంటే వారికి ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన సేవ నిర్వ హించారు. అనంతరం సాయంత్రం ఊంజల మండపంలో ఊంజల్ సేవ నయనానందక రంగా నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి కృష్ణమూర్తి, సిబ్బంది నాగరాజ, భక్తులు పాల్గొన్నారు.

హనుమంతునిపై ఊరేగిన రాఘవుడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 8 గంటలకు ఉత్సవర్లకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, సుగంధ పుష్పాలతో నయనానంధకరంగా అలంకరించి హనుమంత వాహనంపై స్వామివారు తిరుమాఢ విధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. వాహన ఎదుట ఇరువైపులా మహిళలు నేతి దీపాలతో స్వాగతం పలికారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్ సేవ, రాత్రి 8గంటలకు సింహ వాహనంపై స్వామివారు విహరిస్తారు.

ఉచిత తాగునీటి సరఫరా ట్రాక్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి నియోజకవర్గంలోని కాటిమాయకుంట గ్రామంలో తాగునీరు సమస్య ఎక్కువగా ఉండడంతో మాజీ సర్పంచ్ కొండ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత తాగు నీరు అందించడానికి నూతన ట్రాక్టర్‌ను టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన రాంప్రసాద్‌రెడ్డిని, కొండా భాస్కర్‌రెడ్డిని షోరూం యజమానులు దుశ్శాలువతో, గజమాలతో గజమాలతో సత్క రించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న రాంప్రసాద్‌రెడ్డి